ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారము, మార్చి 20, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- IV నంబరు --5

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 29

## SATURDAY, THE 20th MARCH, 2010

**13 L.A. IV SESSION, VOL—IV No. - 5**

**29 - Phalgun, 1931 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 23 వ రోజు)**

**శనివారము, మార్చి 20, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

5. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

6. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

7. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

8. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

9. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)


**&&&&**

**(Mr. Speaker in the Chair)**

**....**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri S. Venugopala Chary garu and others regarding the alleged irregularities in implementation of National Rural Employment Guarantee Scheme in the State is disallowed.

Adjournment Motion given notice by Sri P. Gandhimohan garu and others regarding the alleged irregularities in implementing National Rural Employment Guarantee Scheme in the State is disallowed.

Adjournment Motion given notice by Sri Akbaruddin Owaisi garu and others regarding the pitiable working conditions and low wages of Home Guards in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the reported comments of the Central Planning Commission on implementation of welfare schemes in the State is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the reported observations of the Central Planning Commission about the implementation of welfare schemes in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the miserable conditions of Home Guards and the need to provide minimum wages and other facilities is disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం. 221(1825)

ప్రశ్న నెం.. 222(1608 )

Question No. 221(1825) is postponed at the request of the Member.

Question No. 222(1608 ) is also postponed at the request of the Member.

( గౌ. ప్రతిపక్ష సభ్యులందరూ లేచి నిలబడి సభకు అంతరాయం కల్పించసాగారు.)

# సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

MR. SPEAKER: You come in some other form. I will allow the discussion. ప్రతి రోజూ వచ్చి ఈ విధంగా సిక్స్ ఆర్ సెవెన్ అడ్జోర్న్‌మెంట్ మోషన్స్ తెచ్చి ఈ విధంగా సభను స్టాల్ చేస్తూ వుంటే ఎలా? ఇంపార్టెంట్ ఎజెండా వుంది మనకు. లెటజ్ ఫినిష్ ది ఎజెండా.

శ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ) : అధ్యక్షా, పేదల కడుపు కొట్టి దళారీల కడుపు నింపుతున్నది ఈ ప్రభుత్వం .

డా. నాగం జనార్దన రెడ్డి (నాగర్ కర్నూలు): రూ. 700 కోట్లు దోపిడీ చేస్తున్నారు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You have made a Special Mention yesterday. It is under consideration of the Government.

(అంతరాయం)

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, పేదల కడుపు కొట్టి మధ్య దళారీల కడుపు నింపుతున్నది ఈ మంత్రి వర్గం .

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మనం అమలు చేస్తున్నటువంటి, అనేకమైనటువంటి కార్యక్రమాలలో యిది కూడా ప్రధానమైనటువంటి కార్యక్రమం. దీనిని మేం ఎప్పుడూ కూడా లోప రహితంగా అమలు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం . ఎన్నో రెవ్యూలు పెట్టుకున్నప్పుడు గాని, కలెక్టరు దగ్గర గాని మేం ఒకటే చెబుతున్నాం . ఈ కార్యక్రమం కేంద్రం ప్రారంభించింది. మనం దీనిని ఉపయోగించుకుని రాష్ట్రం బాగుపడటానికి ప్రయత్నంచేయాలి. ఎక్కువ పని దినాలు చూపించాలి. అయితే, ఇవన్నీ సిస్టెమెటిక్‌గా, సైంటిఫిక్‌గా జరగాలని చెబుతూ వున్నాం . అయినా కొన్ని చోట్ల తప్పులుండ వచ్చు. పెద్ద ప్రోగ్రాం రాష్ట్రం అంతా జరగాలి. నేను మనవి చేసేది దేశం మొత్తం అంతా కూడా ఈ ప్రోగ్రాం అమలు జరుగుతున్నా కూడా బాగా యుటిలైజ్ చేసుకుంటున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశే.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, పేదల కడుపు కొట్టి మధ్య దళారీల కడుపు నింపుతున్నది ఈ మంత్రి వర్గం .

డా. కె. రోశయ్య: పాపం కేశవ్ గారు గాని, మిగతా వాళ్లు గాని, రోజూ ఏదో ఒకటి వెతకాలి. వాళ్లకు ఏం కార్యక్రమాలు దొరకడం లేదు. ఒక మంచి కార్యక్రమాన్ని కూడా వారు బజారు ఎక్కించి, దేశం మొత్తం మీద రాష్ట్రానికి బాగా అమలు జరుగుతోందని మంచి పేరు వస్తే కూడా ఆ పేరు లేకుండా వుండాలనే ధ్యేయంతో ఈ

విధంగా చేస్తే అది సవ్యమైంది కాదు. వారు ఏమైనా స్పెసిఫిక్‌గా వుంటే దయచేసి మాకు రాయమనండి. తప్పకుండా చర్య తీసుకుంటాం . తప్పు చేసే వాళ్లను,దోపిడీ చేసే వాళ్లనూ ఎవరినీ వెనుక వేసుకుని రావలసిన పని లేదు. తప్పెక్కడున్నా కూడా కఠినంగా శిక్షిస్తాం .

నేను మనవి చేసేది ప్రతి రోజూ ఒక్క అంశంతో కాకుండా, ప్రధానమైంది నిజంగా ఇవాళ కొత్తగా వచ్చి ఏదైనా లోపం జరిగితే దానిని మీరు అడ్జోర్న్‌మెంట్ మోషన్ రూపంలో ప్రస్తావన చేయడం పరిపాటి గాని, యిదెక్కడండీ? ఏదో ప్రతి రోజూ ఏదో వేయాలి కాబట్టి, కూర్చుని దేనిమీద వేద్దాం, దేనిమీద వేద్దాం అని యిలా చేయడం, యిలా అయితే ఎలాగండీ? ఇది మంచిది కాదు. సభా సమయాన్ని దయచేసి వృధా చేయకుండా కార్యక్రమాన్ని సాగించండి. సభలో అనేకమైనటువంటి విషయాలు చర్చించుకోవలసినవి వున్నాయి. డిమాండ్సు మీద మాట్లాడటానికి మీకు ఆసక్తి వుంటే మీరు పార్టిసిపేట్ చేసి, you can effectively represent your case. దయచేసి అడ్జోర్న్‌మెంట్ మోషన్ అక్కర్లేదు. విత్ డ్రా చేసుకుని సభను సజావుగా నడుపుకొనడానికి సహకరించవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER: Adjournment Motions are already rejected.

శ్రీ వట్టి వసంత కుమార్ (గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి): అధ్యక్షా, ఈ రోజు ఈ దేశంలో ఎన్ఆర్ఇజిఎస్ గురించి అన్ని రాష్ట్రాలలో కూడా ఆంధ్ర ప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీసుకోవాలని చూస్తున్నాయి. మీరు ఏ రూపేణా అనుమతిస్తే, ఆ రూపేణా ప్రభుత్వం తరఫున మేం సిద్ధంగా వున్నాం .

MR. SPEAKER: In Tea Break we will sit down and discuss. ఏ విధంగా హౌస్‌లో చర్చకు తీసుకోవాలో మనం చూద్దాం. That is enough. Government has come forward. Please resume your seats.

(INTERRUPTIONS)

ఉ.9.10

MR. SPEAKER: In Tea Break we will fix up in whatever way you want. You are losing valuable time of the House. Government was gracious enough to come forward for discussion.

(INTERRUPTIONS)

We have already lost ten minutes. Now Question No.1569, Minister for Major Irrigation.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### మూసీప్రాజెక్టు రిజర్వాయరు సామర్థ్యం తగ్గుదల

ప్రశ్న నెం. 223(1569)

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)–గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) మూసి ప్రాజెక్ట్ రిజర్వాయర్ సామర్ధ్యం తగ్గిపోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా; అయితే, ఆ వివరాలేమిటి;

ఆ) అయితే, ప్రాజెక్ట్‌ను ఆధునికీకరణ చేయడానికి ప్రభుత్వం పరిశీలించడమవుతుందా;

ఇ) ఎ.ఎం.ఆర్.పి.నుండి మూసి ప్రాజెక్ట్‌కు నీటి సరఫరాను అధికం చేయడానికి కూడా ప్రభుత్వం పరిశీలించడమవుతుందా?

**భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) అవునండీ, 1963లో ప్రాజెక్ట్‌ను నిర్మించిన సమయంలో రిజర్వాయరు మొత్తం సామర్ధ్యం 5.27 శతకోటి ఘనపుటడుగులు (టి.ఎం.సి.లు). ప్రస్తుతం దీని సామర్ధ్యం 4.47 శతకోటి ఘనపుటడుగులు (టి.ఎం.సి.లు).

ఆ) ప్రాజెక్ట్‌ను ఆధునికీకరణ చేయడంవల్ల రిజర్వాయరు సామర్ధ్యంలో ఎటువంటి మార్పు / ప్రభావం ఉండదు.

ఇ) అవునండీ, కృష్ణానదిలో వరదలు వచ్చినప్పుడు విపత్తు సందర్భంలో మాత్రమే.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: టీ బ్రేక్‌లో ఏవిధంగా ఎప్పుడు చర్చకు తీసుకుందామనేది మాట్లాడుకుని ఆ ప్రకారం చేద్దాము. Please resume your seats. Yes Ranga Reddy garu. We will discuss in Tea Break. Kishan Reddy garu, please resume your seats.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా,.................

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

(''ఉపాధి హామీ అవినీతిని, అరికట్టాలి'' అని ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి శాసనసభ్యులు నినదించారు)

MR. SPEAKER: You are not serious about Business.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI (CFHANDRAYANAGUTTA): About Home Guards, .......

MR. SPEAKER: In what way it could be taken up we will discuss in Tea Break.

SRI AKBARUDDIN OWAISI: Sir, Home Guards are getting only Rs. 130/-. ....

(At that juncture, Sri Botsa Satyanarayana, Minister for Panchayat Raj was attempting to speak)

MR. SPEAKER: Minister garu, do you want to say anything?

శ్రీ బొత్స సత్యన్నారాయణ (పంచాయితీరాజ్‌శాఖమంత్రి): అధ్యక్షా, మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడిన మాటల్లో చెప్పటం జరిగింది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.గాని ......... (అంతరాయం)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు(పాలకుర్తి): మంత్రులకు ఎట్లా అవకాశం ఇస్తారండీ?

మిస్టర్ స్పీకర్: అయిదుమందికి ఇస్తానండీ. మీరు ఆర్డర్‌లో లేకుండా మాట్లాడటానికి అవకాశం ఇవ్వమంటే ఎట్లా ఇస్తాను?

శ్రీ బొత్స సత్యన్నారాయణ: చర్చించటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదన్న విషయాన్ని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంకొక ఫామ్‌లో వారికి ఏదొక సమయంలో అవకాశం ఇవ్వండి. తప్పకుండా ప్రభుత్వం ముందుకు వచ్చి వారికి ఉన్న సందేహాలను తీరుస్తుంది. సభను జరుపుకోనీయండి, ఆ సమస్యమీద కూడా చర్చిద్దామని గౌరవసభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER: In Tea Break we will decide.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టండి.

మిస్టర్ స్పీకర్: నేను సంస్కృతం మాట్లాడలేదు కదండీ? ఈ అంశంపై ఈ హౌస్‌లో చర్చ ఏవిధంగా తీసుకురావాలనేది టీబ్రేక్‌లో మాట్లాడదాం అంటున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి(వనపర్తి): అధ్యక్షా,.....................(అంతరాయం)

MR. SPEAKER: I am making it very clear. In Tea Break you can come to my Chambers. Government Representative will also come. Government has come forward for a Debate. Which way and in what form we have to take we will decide.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: సర్, మేము ఒక బాధ్యతాయుత ప్రతిపక్షంగా ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మమల్ని ఎంత అవహేళనగా మాట్లాడుతున్నారు సర్? ప్రతిపక్షాలకు ఏమి పని ఉండదు, ప్రొద్దున్నే కాగితంతీసి దేనిమీద ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలో డిసైడ్‌చేసుకుంటున్నారని మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారేమో మాకు పని లేదు, ఏదో ఒకటి వెతుకుతుంటామని అంటున్నారు. మీరంటున్నారు, "నేను తెలుగులోనే చెబుతున్నాను" అని అంటున్నారు. మేమంటున్నాము, మేము కూడా తెలుగులోనే బాధపడుతున్నాము సర్. ఇదేమిటి సర్? ఇది ★★[*]

MR. SPEAKER: Chandrasekhar Reddy garu, it will not go on record.

(INTERRUPTIONS)

How we have to get it in a debate in the House is my concern. I am telling you, ఏవిధంగా, ఎప్పుడు చర్చకు తీసుకువద్దామనేది టీ బ్రేక్‌లో కలసి డిసైడ్ చేద్దామంటే, దానికంటే నన్ను ఏమి చెప్పమంటారు?

(INTERRUPTIONS)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (నగరి): ఏ ఫామ్‌లో రమ్మంటారు? ఒక్క 344 రాదు, ఒక్క షార్ట్ డిస్కషన్ రాదు, ఒక్క కాలింగ్ ఎటెన్షన్ మోషన్ రాదు.

మిస్టర్ స్పీకర్: ఎవరివల్ల రావటంలేదు, you discuss about that also. Please resume your seat. అందరూ అంశాలు చర్చకు రావటంలేదంటున్నారు, ఎవరు వేస్ట్ చేస్తున్నారో ముందు డిసైడ్ చేసుకోండి. Plese resume your seat. You are getting into controversy. Out of respect I have given you mike. I don't expect you going into controversy. How to get item discussed, we can decide. మీరొక ఎలిగేషన్‌చేసి, వారు కౌంటర్ ఎలిగేషన్‌చేస్తే the House is going somewhere. హౌస్ నడుపుకోవాలంటే ఒక పద్ధతి ప్రకారం నడుపుకోవాలి. We can't go like that.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: సర్, కాంట్రవర్సీ చేయటం మా ఉద్దేశ్యం కాదు. మమ్మల్ని అవహేళన చేస్తుంటే మౌనంగా కూర్చోమనటం అన్యాయం. మేము ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో అడిగాము. మాకు ఈ అంశంపై సీరియస్ కన్‌సర్న్ ఉంది. మేము గత బడ్జెట్‌లో కూడా ఈ అంశంపై మాట్లాడాము. We quoted glaring specific instances. ఒక్క దానిపై కూడా రిప్లై రాలేదు. మావద్ద వందల రిపోర్ట్స్ ఉన్నాయి.

[*] Expunged as ordered by the Chair

MR. SPEAKER: OK. We will get for discussion. ఇంక దానికంటే ఎక్కువ ఏమి చేయాలి?

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: సర్, ఇదే అంశంపైన మేము కాలింగ్ ఎటెన్షన్ మోషన్ ఇచ్చాము, రాలేదు. మేము ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వటానికి inevitable అయింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఇది పేపర్లో చూసి ఇచ్చింది కాదు సర్. It is a blatant violation of Act.

MR. SPEAKER: Adjournment Motion has been rejected. We will get it for discussion. Your point of view is that in some form or other, it should be discussed. We have lost 20 minutes already.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: సర్, మేము ఎందుకు అడిగామో చెప్పాలి కదా?

MR. SPEAKER: You leave it there. I have rejected. అవసరంలేదు, నేను చదివి విన్పించాను, రిజక్ట్ చేశాను. It is over. In some form or other, it will be taken up. I request you to leave it there.

(INTERRUPTIONS FROM SRI JULAKANTI RANGA REDDY)

Ranga Reddy garu, in Tea Break we will decide.

(INTERRUPTIONS)

I will adjourn the House if you don't want to co-operate. There is nothing I can do.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ): అధ్యక్ష, ...................... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: డిస్కషన్‌లో అన్నీ మాట్లాడుకోండి. మీకు ఏమేమి కావాలో దయచేసి డిస్కషన్‌లో మాట్లాడుకోండి. My concern is to arrange a platform for you to discuss. That I will do it in Tea Break. Please resume your seat. Ranga Reddy garu, వారు మాట్లాడింది రికార్డ్‌లలోకిపోదండీ, మీరు మాట్లాడిందే రికార్డ్‌లలోకి పోతుంది. Whatever they speak will not go on record. I have given you opportunity. I have given you mike.

ఉ.9.20

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డి గారూ, మాట్లాడండి.....

(తెలుగుదేశం సభ్యులు ప్లకార్డులతో తమ స్థానాల వద్ద నుంచుని నుంచి అంతరాయం గలిగించసాగారు )

డిస్కషన్ జరిగేటప్పుడు మీరు ఏవేమి మాట్లాడాలనుకుంటున్నారో దయచేసి అప్పుడు మాట్లాడు కోండి..... My concern is to arrange a platform for discussion.

రంగారెడ్డి గారూ, వాళ్లు మాట్లాడేది రికార్డుల్లోకి పోదండీ..... ఎందుకంటే వాళ్లకు మైకు ఇవ్వలేదు. మీకు మైకు ఇస్తున్నాను. మీరు క్వశ్చన్‌పై మాట్లాడండి.....

శ్రీ జూలకంటి రంగారెడ్డిః హౌస్ ఆర్డర్‌లో ఉండాలి కద సార్?

(తెలుగుదేశం సభ్యుల నుంచి ఇంకా అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రంగారెడ్డి గారూ , క్వశ్చన్‌పై మాట్లాడడానికి మీకు అవకాశమిచ్చాను. మీరు క్వశ్చన్ అడగండి. లేకపోతే ఐ విల్ గో టు నెక్స్ట్ క్వశ్చన్...

శ్రీ జూలకంటి రంగారెడ్డిః క్వశ్చన్ అడగడానికి నేను సిద్ధంగానే ఉన్నాను సార్.... కాని హౌస్ ఆర్డర్‌లో లేకుంటే ఎట్లా మాట్లాడగలను సార్?

మిస్టర్ స్పీకర్ః మీరు క్వశ్చన్ స్టార్ట్‌చేయండి......

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు తరువాత రెండవ పెద్ద ప్రాజెక్టుగా ఇవ్వాళ మూసీ ప్రాజెక్టు ఉన్నది....

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

(తెలుగుదేశం సభ్యుల నుండి మళ్లీ అంతరాయం )

MR. SPEAKER: For no reason, you are stalling the House. This is not proper.

డాక్టర్ కె. రోశయ్యః అధ్యక్షా, తాము రిపీటెడ్‌గా ఇన్నిసార్లు చెప్పినా, ఆ అంశాన్ని ఏ విధంగా టేకప్ చెయ్యాలో చర్చించటానికి టీ బ్రేక్‌లో తమ ఛేంబర్స్‌కు రండి అని చెప్పినా వారి ధోరణిలో ఏ మాత్రం మార్పు లేకుండా సభను డిస్టర్బ్ చేయటమే పనిగా పెట్టుకొని ఈ రకంగా అభ్యంతర పెట్టటం మంచిది కాదు.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

అధ్యక్షా, సభలో చర్చల పట్ల వారికి ఆసక్తి లేదనే దానికి ఇంతకంటే ప్రబల నిదర్శనం అక్కర్లేదు. తాము టీ బ్రేక్‌లో రండి, మాట్లాడుకుని ఏఫార్మ్‌లో డిస్కస్ చేయాలో నిర్ణయిద్దామని స్పష్టంగా చెప్పారు. మేం కూడా ఫుల్ డిస్కషన్‌కు ప్రిపేర్డ్‌గా ఉన్నామని చెప్పటంతో పాటు డిస్కషన్ ఏ పద్ధతిలో చేపట్టాలన్నది తమకే

వదిలిపెట్టాము. అయితే మేం చెప్పినట్లే నడవాలి, అజెండా ప్రకారం నడవటానికి వీల్లేదు, క్వశ్చనవర్ అక్కర్లేదు అనేది పద్ధతి కాదు. ప్రధాన ప్రతిపక్షానికి ఉండకూడదు ఈ లక్షణం.

సభ నడిచే దానికి ప్రధాన ప్రతిపక్షం వారు దయచేసి సహకరించండి. సభ ఆర్డర్‌లోకి రాకపోతే మీరు అడ్జర్న్ చేసి వారిని పిలిచి మాట్లాడండి. కాని ఈ రకంగా చేయటం చూస్తే జనం నవ్వుతున్నారు ప్రతిరోజు........

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః ఇటీజ్ నాట్ ప్రాపర్.... ఇటీజ్ నాట్ ప్రాపర్.... ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్.... In Tea Break, we will decide. రంగారెడ్డి గారూ, మీరు మాట్లాడండి.....

శ్రీ జూలకంటి రంగారెడ్డిః వాళ్లు కూర్చోనిదే నేనెలా మాట్లడగలను సార్? ....

మిస్టర్ స్పీకర్ః మీరు ప్రశ్న అడగండి ....

శ్రీ జూలకంటి రంగారెడ్డిః వాళ్లు కూర్చోకుండా నన్నేమి మాట్లాడమంటారు?....

మిస్టర్ స్పీకర్ః అయితే నన్నేమి చేయమంటారు...... అడ్జర్న్ చేయమంటారా? What do you want me to do? ఇప్పటికే 25 నిమిషాలైంది. క్వశ్చన్‌కు ఫస్ట్ సిగ్నేటరీ మీరే కాబట్టి అడగటానికి మీకు మైకు ఇస్తున్నాను. అయినా మీరు మాట్లాడటం లేదు.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు "ఇదేమి రాజ్యం ..... ఇదేమి రాజ్యం ....... దొంగల రాజ్యం ...... దోపిడి రాజ్యం ....." "ఉపాధి హామీ పనులు కాంగ్రెస్ కార్యకర్తల భోజ్యం " అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు )

ఇప్పుడు మీకు హౌస్ నడవటానికి ఇంటరెస్ట్ లేదంటే ఎవరేమీ చేయలేరు ..... యు ఆర్ లూజింగ్ వాల్యూబుల్ టైం .....

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా )ః ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టే చర్చిద్దామని చెప్పాం సార్.....

మిస్టర్ స్పీకర్ః ఏ ఫార్మ్‌లో టేకప్ చేయాలో, డేట్, టైం డిసైడ్ చేయటానికి టీ బ్రేక్‌లో వచ్చే ఓపిక కూడా మీకు లేదాండీ? ..... ఇటీజ్ నాట్ కరెక్ట్ ......

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా )ః ఇంతకంటే ఇంపార్టెంట్ ఏముంటుంది సార్? ....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ రంగారెడ్డి గారూ మాట్లాడండి....

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

You yourself decide what we have to do. What do you want me to do? Whether you want the House to run? If you are not serious, I will adjourn the House and go.

డాక్టర్ జె. గీత(సమాచారశాఖమంత్రి): అధ్యక్షా, ఇటీజ్ నాట్ ప్రాపర్. Question Hour is the property of the House. You are the final authority. We have to abide by you. We must respect the Chair. డిస్కషన్‌కు మీరు అవకాశమిస్తామన్నారు. ఏ ఫార్మ్‌లో, ఎప్పుడు టేకప్ చెయ్యాలన్నది డిసైడ్ చేయడానికి మీరు టీ బ్రేక్‌లో రమ్మన్నా వాళ్లు ఎందుకంత రాద్ధాంతం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. డిస్కస్ చేయడానికి వచ్చిన అవకాశాన్ని ఎందుకు పోగొట్టుకుంటున్నారు వాళ్లు?

డాక్టర్ నాగం జనార్ధన రెడ్డి(మైకు లేకుండా) : సార్, ఇంతవరకు ఒక్క డిస్కషన్ కూడా రాలేదు.....

డాక్టర్ జె. గీత : డిస్కషన్‌ను ఏ ఫార్మ్‌లో చేపట్టాలో,డేట్, టైం ఫిక్స్ చేద్దాం రమ్మని స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చినా మీరు ఈ విధంగా చేయడం మంచిది కాదు జనార్ధన రెడ్డి గారూ..... డిస్కస్ చేయడానికి అవకాశమిస్తామన్నా దాని మీద మీరు ఎందుకు అంత పట్టుపడుతున్నారు? స్పీకర్ గారు మిమ్మల్ని చర్చించటానికి పిలుస్తామంటున్నారు. Let us abide by the Ruling of the Chair and let us go on Question Hour.

(INTERRUPTIONS)

MR. SPEAKER: The House is adjourned for Half-an-Hour.

(The House then adjourned at 09.26 AM)

ఉ.9.50

(After break, the House reassembled at 9.59 a.m. with Hon'ble Speaker in the Chair.)

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ సీట్లలోంచి ముందుకు వచ్చి - ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ ఒక ఫార్స్, ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ కార్యకర్తల భోజ్యం ... అని రాసి వున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు.)

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : సార్, ఒక సజెషన్. బిఏసి సమావేశం ఏర్పాటు చేయండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: సార్, మైకు ఇవ్వండి .

MR. SPEAKER : I said that we would talk in tea-break. If I give you mike, you will again deviate from the issue and get into controversy.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: సార్, బిఏసి పిలవండి . ఇప్పటి వరకు రూల్-344 క్రింద గానీ, రూల్-74 క్రింద ఒక్క అంశాన్ని కూడా చర్చకు చేపట్టలేదు. ఒక్క షార్ట్ డిస్కషన్ కూడా టేకప్ చేయలేదు. ఇప్పటికే 24 రోజులు అయిపోంది, ఏ అంశమూ చర్చకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సభ ఆర్డర్లో లేకపోతే నేను ఎవరికి చెప్పుకోవాలి సార్?

ఉ.10.00

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): ఇంకా ఆరు రోజులే ఉన్నాయి. ఈ ఆరు రోజుల్లో ఎలా చేయాలనే ఆలోచన చేయండి.

(టిడిపి పార్టీ నుండి అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats. If you are not interested in running the House....................

(టిడిపి పార్టీ నుండి అంతరాయం)

ప్రజాసమస్యలు చర్చ చేసుకోకూడదనుకుంటే మనం ఏమి చేయలేము.

(INTERRUPTIONS)

Please resume your seats. I said I will call you in the Tea Break then we can talk.

(కొంతమంది టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి 'కాంట్రాక్టర్సు అవతారమెత్తిన కాంగ్రెస్ కార్యకర్తలు, ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ ఒక ఫార్సు' అనే ప్లకార్డులు సభలో ప్రదర్శిస్తూ, స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

డా. నాగం జనార్ధన్‌రెడ్డిః మనం బిఎసిలో చర్చించుకున్నాము. కాని ఒక్క అంశాన్ని కూడా చర్చించలేకపోతున్నాము. ఇంకా ఐదారు రోజులు మాత్రమే మిగిలి ఉంది. మా ఆవేదన మాకుంది. ఉపాధి హామీకి సంబంధించి గత బడ్జెట్‌లో కూడా మాట్లాడాము. దానికి కూడా సమాదానం రాలేదు. ఈ ప్రభుత్వంలో దాని మీద కూడా చర్చ లేదు. బిఎసి పిలవండి. ఈ ఆరు రోజులైనా ప్రజాసమస్యలు, ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవకతవకలను చర్చించుకుందాము. సభ ఉంది దేనికి? ★★ *చర్చించకపోతే చాలా కష్టం .

MR.SPEAKER: You promised that you will not go into the subject. Please resume your seat. That will not go on records. You should not misuse the mike. టీ బ్రేక్‌లో కూర్చుందాము. In the Tea break we will sit and discuss. Now please resume your seat.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుః అనవసరమైన సూచనలు, సలహాలు అవసరం లేదు.

(టిడిపి పార్టీ నుండి అంతరాయం)

MR.SPEAKER: Yes Minister for Legislative Affairs.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(రెవిన్యూశాఖమంత్రి)ః లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ మాట్లాడుతుంటే కూర్చునే సాంప్రదాయం లేకపోతే ఎలా? ప్రతిసారి శనివారం హాలిడే ఇస్తున్నాము. బిజినెస్ ఉంది. అన్నీ చర్చకు రావాలని అన్ని పార్టీలు అంగీకరించాయి. ఈ శనివారం ఇలా పాడుచేస్తే ఎలా? లేకపోతే అడ్జర్న్ చేయండి. డిస్కస్ చేయాలని అనుకున్నాము. డిస్కస్ చేయాలని ప్రభుత్వం ముందుకొచ్చింది. ఏఫార్మ్‌లో తీసుకున్నా జవాబు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యము అవుతుందని భావిస్తున్నాము.

---

* Expunged as ordered by the Chair

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట): సమావేశాల సందర్భంగా ప్రధాన సమస్యలు చర్చకు రావడం లేదు. మైనారిటీస్‌కు 4 శాతం రిజర్వేషన్సుకు సంబంధించి షార్ట్ డిస్కషన్ తీసుకున్నాము. ఇంతవరకు చర్చకు రాలేదు. ఒక్క డిమాండ్ కూడా పూర్తి కాలేదు. క్వశ్చన్ అవర్‌తో, ఇతర అంశాలతో సభ గడచిపోతుంది. రోజులు చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకం చాలా ముఖ్యమైనది. దాని మీద అందరినీ పిలిచి, చర్చించి ఒక నిర్ణయం తీసుకోండి. సభ వాయిదా వేసి, ఒక అర్ధగంట అందరిని పిలిచి మాట్లాడి డెసెషన్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్: సభ వాయిదా వేసేది ఉండదండీ. క్వశ్చన్ అవర్ తరువాత బ్రేక్‌లో మాట్లాడుదాము. We have already lost one hour. We will decide in the tea break.

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి): తమరికి తెలియంది కాదు. జాతీయ ఉపాధిహామీ పథకం చాలా ముఖ్యమైంది. టీ బ్రేక్‌లో బిఏసి పిలవండి. మెంబర్స్ అంతా అవైలబుల్‌గా ఉంటారు. అసెంబ్లీ ఇంకా చాలా తక్కువ రోజులు మాత్రమే ఉంది. ఒక మంచి వాతావరణంలో జరుపుకుందాము.

MR.SPEAKER: Our Agenda is already prepared. I think we had enough.

శ్రీ గుండ మల్లేష్: వట్టి వసంతకుమార్‌గారు మాట్లాడడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సభ నడవడం అనేది అందరి బాధ్యత. నిన్న సాయంత్రం బిల్లు మీద సెషన్ పెట్టారు. అందరం వచ్చాము, అందరం సహకరించాము. పట్టుదలకు పోవద్దు. ఉన్న పరిస్థితిని చక్కపెట్టడానికి మీరు దయచేసి వెంటనే ఆల్ పార్టీస్‌ని బిఏసికి పిలవండి. ఇంకా ఐదారు రోజులు మాత్రమే ఉంది. ఆ ఎజెండా తయారు చేసుకుందాము. సమయం వృధా చేయవద్దు. మీరు కూడా పట్టుదలకు పోవద్దు. తమరు వెంటనే బిఏసి పిలవండి.

శ్రీ వట్టి వసంత కుమార్: క్వశ్చన్ అవర్ కాకుండా బిఏసి ఏమిటి?

డా.కె. రోశయ్య: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం హెచ్చు బాధ్యత తీసుకుని సభ నడిపించడానికి ప్రయత్నం చేయాలి. రిపీటెడ్‌గా తమరు అప్పీల్ చేస్తున్నారు. నేను గవర్నమెంట్ వైపు నుండి పదేపదే అప్పీల్ చేస్తున్నాను. ఏ సమస్య .....

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: బిఏసి పిలవండి.

డా.కె. రోశయ్య:వారు ఏమి డిక్టేట్ చేస్తే అది డిక్టేషన్ తీసుకుని సభ నడపడం మా వల్ల కాదండీ. మర్యాద పద్ధతి ఉండదా? బిఏసిలో తీసుకున్న నిర్ణయం, వారు బయటకు వచ్చేటప్పుడే ఒట్టేసుకొని అబ్బే ఇది ఇక్కడే వదలి పెట్టేద్దాము, మేము ఏది అమలు చేయమని బయటకు వచ్చి బిఏసికి పిలవండి, బిఏసికి పిలవండి అని అనడం దేనికండీ? నిబంధనల ప్రకారం సభ నడుపుకుందాము అని అనుకున్నాము. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏదైనా ఉంటే అడగండి. క్వశ్చన్ అవర్ బిగినింగ్‌లోనే అడ్డుకుంటూ పైపెచ్చు సమయం అంతా వృధా అయిపోతుందండీ, ఐదు రోజులే ఉందండీ అంటే ఎలా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః మీరే రోజా చేసేది.

డా.కె. రోశయ్యః జనం అంతా చూస్తున్నారు. మీ పాత్ర ఏమిటో, మా పాత్ర ఏమిటో ప్రజలు అంతా చూస్తున్నారు. చూడకుండా ఎలా ఉంటారు? నిబంధనల ప్రకారం నడచుకోవడానికి ఏ సమస్య అయినా తమ అనుమతితో ఎజెండాలో వస్తే చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. ఏ సమస్య మీద రిజర్వేషన్ లేదు. కాని డిక్టేట్ చేయడం, ఎజెండాకు సంబంధం లేకుండా చేయడం పద్ధతి కాదు. పెద్దలు మల్లేష్‌గారు, రంగారెడ్డి గారు పెద్దమనుషులు, మంచి సలహా చెబుతారని అనుకున్నాను. సలహా చక్కగా చెప్పారు. ఆపివేసి బిఏసి పిలవండి. ఇదటండీ? అదా మీరు చెప్పే సలహా?

ఉ.10.10

(అంతరాయం)

MR.SPEAKER: You are not interested in running the House. I cannot do anything. Please resume your seats. మీరు కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు సార్, సార్ అని కోరసాగారు)

("ఇదేవి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం" అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయాసాగారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (వ్యవసాయశాఖమంత్రి)ః అధ్యక్షా, నా కోరిక ఏమంటే ప్రతిపక్ష సభ్యులు వారికి అర్థం కాకుండా ఇప్పుడు ఇలా వ్యవహరిస్తుంటే వేరు, కానీ అర్థమై కూడా ఇలా వ్యవహరించడం బాగాలేదు. టీబ్రేక్‌లో పిలిపించి మాట్లాడతానని, ఆ సబ్జెక్టును ఏవిధంగా డిస్కషన్‌కు తీసుకోవాలా అని చూస్తున్నామని మీరు పదే పదే చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, సంబంధిత శాఖ మంత్రిగారు కూడా చెప్పారు. ఈ సబ్జెక్టును డిస్కషన్‌కు తీసుకోవడానికి మేం తయారుగా ఉన్నామని చెప్పారు. మీరు ఎపుడు ఎలా అనుమతించాలనుకుంటే అనుమతించడని కూడా చెప్పారు. అంత చెప్పినా కూడా వారు అలా ప్రవర్తించడం చాలా బాధగా ఉంది. మేం కూడా రిక్వెస్ట్ చేశాం. శనివారం కూడా సభ నడుపుకుంటున్నాం, ఎందుకంటే అన్ని సబ్జెక్టులు డిస్కషన్‌కు రావాలని. సభ్యులందరూ కూడా ప్రశ్నలున్నాయని చెబుతున్నారు. కనీసం ముప్పై మందికి సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయని, వాటిని హైజాక్ చేయడం బాగాలేదని చెబుతున్నాను. అంతకు మంచి, మంత్రులుగా మేం ప్రభుత్వాన్ని కూడా నడపాలి సార్. ఇటు అసెంబ్లీ జరగకపోగా, అటు ప్రభుత్వంలో మాకు పరిపాలన కూడా జరగదు. దయచేసి మీరు ఒక నిర్ణయం తీసుకోండి. సభ జరగడమా, లేకపోతే మేం సెక్రటేరియట్‌కు వెళ్లి కూర్చుని మేం ప్రభుత్వాన్ని నడపడమా. మీరు దయచేసి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

(Interruptions)

MR.SPEAKER: It is not proper. Please resume your seats.

(Interruptions)

నేను ఎన్ని సార్లు అప్పీల్ చేసినా కూడా మీకు సభ నడుపుకోవాలనే ఇంటరెస్ట్ లేకుండా ఉంటే... there is nothing I cannot do.

డా.నాగం జనార్ధనరెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, బీఏసి సమావేశం పెట్టండి సార్.

MR.SPEAKER: BAC is not required.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్( పొన్నూరు)ః (మైక్ లేకుండా) షార్ట్ డిస్కషన్ కూడా రాలేదు.

మిస్టర్ స్పీకర్ః 344లు ఏమి పెండింగ్ ఉన్నాయి మా దగ్గర? మీరు ఏమి మాట్లాడుతున్నారు? You don't know. ఏమి మాట్లాడతారు? సభ నడవడానికి మీకు ఇంటరెస్ట్ లేకుండా ఉంటే I am sorry. If this is the way, I cannot do anything.

The House adjourned for one hour.

(Then the House adjourned for one hour at.10.13 a.m.)

ఉ.11.10

(THE HOUSE RE-ASSEMBLED AT 11.13 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

MR. SPEAKER: Yes, Ranga Reddy garu ..........

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : సార్, బి.ఏ.సి సమావేశాన్ని ఏర్పాటు చేయండి.

మిస్టర్ స్పీకర్ : టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి మాట్లాడతానని చెప్పాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : బి.ఏ.సి సమావేశాన్ని ఏర్పాటు చేయండి.

MR. SPEAKER: I have given the mike for question hour, Ranga Reddy garu.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TDP)

We will call .....

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TDP)

మీరు చెప్పినట్లు హౌస్ నడవదు. మనకు కొన్ని పద్ధతులు, కొన్ని సాంప్రదాయలు ఉన్నాయి. రూల్స్ ప్రకారం హౌస్ నడుస్తుంది. హౌస్ ఏ విధంగా నడవాలో సీనియర్ మెంబర్స్, వారి మెంబర్స్‌ని ఎడ్యుకేట్ చేయండి.

SRI AKBARUDDIN OWISI: Hon'ble Speaker, Sir, Through you, I would like to request the major Opposition Parties,

An issue was raised in the Adjournment Motion.. The issue was disallowed. Then a demand was made by the Main Opposition Party that the issue should be taken up. When to take and how to take, for that, the Chair was kind enough to ask the Members to come to his Chambers to decide when to take up the issue. With this, another issue was raised, i.e., calling the B.A.C. I request the Opposition Parties to be sure enough as to what is the exact demand. Do you want the Adjournment Motion demand to be discussed? Or you want the B.A.C.? Here there are two things. The major thing is Question Hour The Question Hour has not been taken up. We have wasted time during the question Hour. Moreover the 4% reservation issue has to be discussed as it was told that the issue would be taken up to-day. The Minority demand

is also there for discussion. Two major issues pertaining to minorities are there—minorities demand and backward classes demand are there. We have to take up the matters under rule 344. We have to do some business. Through you, I request the major opposition parties, Hon'ble Speaker has given an assurance to call for a meeting to decide when the Adjournment Motion issue can be taken up. Please consider it. We will go and meet the Hon'ble Speaker and decide when this issue would be taken up. Already we have two important issues which are listed in to-day's agenda—4% reservation for minorities and Essential Commodities.

I request the Opposition Parties to stop the agitation and let this House run.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి) : అధ్యక్షా, హౌస్ నడుస్తున్న విధానాన్ని చూస్తుంటే చాలా బాధగా ఉంది. వాయిదా తీర్మానాల పై చర్చ గురించి ఎవరైనా ప్రయత్నం చేస్తారు. ప్రతిరోజు మీరు వాయిదా తీర్మానాలను dis-allow చేస్తున్నారు. ఈరోజు గట్టిగా పట్టుబట్టడంతో మీరు కచ్చితంగా అవకాశం ఇస్తానని అన్నప్పుడు మేము ఊరుకోవాలి. అది సమంజసం. గతంలో ఈ విధంగా జరిగినప్పుడు ఎలాంటి చర్చకు పిలవలేదని వాళ్లు allegation చేస్తున్నారు. మీరు అవకాశం ఇస్తానన్నప్పుడు వాళ్లు అవకాశాన్ని తీసుకోవాలి. మీ చాంబర్‌కి వచ్చి మీ తో చర్చించి ఏ రకంగా చర్చించుకోవాలి, ఏ రకంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆలోచించాలి. రూల్. 344 ద్వారా లేక షార్ట్ డిస్కషన్ ద్వారా చర్చించుకొని సమస్యను పరిష్కరించుకుంటే బాగుంటుంది. దాదాపు 150 మంది కొత్త ఎం.ఎల్.ఏలు ఉన్నారు. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. ఇక్కడ చూస్తుంటే సమయం అంతా వృధా అవుతుంది. ప్రజల దృష్టిలో మనం చులకన అవుతున్నాము. దయచేసి సమయాన్ని వృధా చెయ్యకుండా ప్రశ్నోత్తరాలను మొదలుపెట్టమని కోరుతున్నాము. వాయిదా తీర్మానాల కోసం పట్టుబట్టినప్పుడు మీరు చర్చించడానికి సమయాన్ని ఇస్తామని అన్నారు. మా సంతృప్తి మేరకు కచ్చితంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని పట్టుబట్టారు)

MR. SPEAKER: We will leave it here.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సార్....

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

MR. SPEAKER: All the remaining questions are deemed to have been answered. (అనుబంధం)

(అంతరాయం)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : కూర్చో. Sit down. What is this?. I don' t want this ....

(Continued interruptions)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : మమ్మల్ని సస్పెండ్ చేసినా పరవా లేదు.

MR. SPEAKER: You don't want to run the House? This is not the way ....

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

The House is adjourned to meet again at 9.00 AM on Monday.

(The House then adjourned at 11.19 AM to meet again at 9.00 on Monday, the 22nd March, 2010).